# Visit of Minister of State for External Affairs and Parliamentary Affairs Shri V. Muraleedharan to UAE (January 19-21, 2021)

January 18, 2021

## విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ యూఏఈ పర్యటన (జనవరి 19-21, 2021)

జనవరి 18, 2021

విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ 2021 జనవరి 19-21 తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన యూఏఈ ప్రముఖులు మరియు యూఏఈలో విస్తృతంగా ఉన్న విభిన్న భారతీయ వర్గాలతో సమావేశం కానున్నారు. పరస్పరం ప్రయోజనం కలిగిన వివిధ ద్వైపాక్షిక మరియు అంతర్జాతీయ అంశాలపై యూఏఈ పక్షంతో ఆయన చర్చలు జరుపుతారు. భారతీయ పౌరులు, ముఖ్యంగా భారతీయ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టిసారించనున్నారు.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలో భారత్ మరియు యూఏఈలు తమ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్ఫూర్తిగా సన్నిహిత సంబంధాలను కొనసాగించాయి. 2020 నవంబర్‌లో విదేశీ వ్యవహారాల మంత్రి యూఏఈ పర్యటనను కూడా జరిపారు. అదేవిధంగా ఇరు దేశాల మధ్య ఎయిర్ బబుల్ ఒప్పందం విజయవంతంగా అమలవుతోంది.

**న్యూఢిల్లీ**

**జనవరి 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.